సూర్య
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
మంగళవారం,30 జనవరి 2024


## పాలకొల్లు ఏఎంసి చైర్మన్‌గా సాలాదేవి



**పాలకొల్లు,మేజర్‌న్యూస్:** పాలకొల్లు వ్యవసాయ మార్కెటింగ్ యాడ్ కమిటీ చైర్మన్గా సాలా దేవి నియమితులయ్యారు, వైస్ చైర్మన్‌గా డిటిడిసి బాబు, మరో 15 మంది సభ్యులతో కమిటీ ఏర్పడింది, గతంలో చైర్మన్గా పదవి చేపట్టిన సాలా నరసయ్య భార్యకు ప్రస్తుతం చైర్మన్ పదవి దక్కినందుకు వారు కృతజ్ఞతలు తెలిపారు, పాలకొల్లు నియోజకవర్గం వైఎస్ఆర్సిపి పార్టీ ఇంచార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు, ఎలమంచిలి మండల వైసీపీ కన్వీనర్ పొత్తూరి బుచ్చిరాజు, మాజీ డిసిఎంఎస్ చైర్మన్ ఎడ్ల తాతాజీ, ఎలమంచిలి మండల వైసీపీ నాయకులు రావూరి బుజ్జి,పెనుమాదం సొసైటీ అధ్యక్షులు కొర్రపాటి వీరాస్వామి, గుణ్ణం సర్వారావు, మామిడిబాబు, తదితరులు అభినందించారు.

## రాజమండ్రి రా కదలిరా సభలో పాల్గొన్న నాయుడు



**నరసాపురం,మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ రాష్ట్రవ్యాప్తంగా రా కదలిరా పేరుతో బహిరంగ సభలు నిర్వహిస్తుంది. దీనిలో భాగంగా సోమవారం రాజమండ్రి రూరల్ కాతేరు లో జరుగుతున్న సభకు ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు హాజరయ్యారు. అధిష్టానం పిలుపు మేరకు తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు కొవ్వలి యతి రాజా రామ్మోహన్ నాయుడు చంద్రబాబుతో కలిసి బహిరంగ సభలో పాల్గొన్నారు.

# ఇతరులకు జ్ఞానం పంచే స్థలం లైబ్రరీ

- జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్



**ఏలూరు,మేజర్ న్యూస్ :** మనం చదివే ప్రతి పుస్తకం జీవితంలో విజయానికి ఒక కొత్త మార్గాన్ని చూపుతుందని జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ పేర్కొన్నారు సోమవారం కార్పొరేట్ సామాజిక బాధ్యత (సియస్ఆర్) నిధులతో రూ. 10 లక్షలు కస్తూరిభా నగరపాలక బాలికోన్నతపాఠశాలలో, రూ. 24 లక్షలతో ఆదివారపుపేటలోని ఎఆర్ డిజికె నగరపాలక ఉన్నతపాఠశాలలో నిర్మించిన లైబ్రరీ గదులను ఆయన ప్రారంభించారు. లైబ్రరీకి సంబంధించిన పలు పుస్తకాలను ఈ సందర్భంగా ఆయన ఆవిష్కరించారు. లైబ్రరీ నిర్వహణకు సంబంధించి సంబంధిత అధికారులు, సిబ్బందికి కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు పుస్తకపఠనంపై ఆసక్తి కలిగించేవిధంగా జ్ఞానానిచ్చే అన్నిరకాల పుస్తకాలను అందుబాటులో ఉంచాలన్నారు.

విద్యార్థులను జ్ఞానవంతులుగా చేసి సమాజానికి తోడ్పడే నైతిక బాధ్యతలు కలిగినవ్యక్తులుగా చేయడంలో లైబ్రరీలు దోహదపడతా యన్నారు. సమాచార జ్ఞానం కలిగిన విద్యార్థులు తమ సొంతంగా చదువుకునే శక్తి కలిగి వారికి కావాల్సిన సమాచార అవసరతలను గుర్తెరిగి సరైన ఆలోచన విధానంతో నడుచుకుంటారన్నారు. విద్యార్థులు తమకు నచ్చిన పుస్తకాలను ఇంటికి తీసుకువెళ్లి చదవి తిరిగి వాటిని పాఠశాలలోని గ్రంథాలయంలో భద్రపరిచేలా చర్యలు తీసుకోవాల న్నారు.గ్రంథాలయ నిర్వహణకోసం ఒక ఉపాధ్యాయుడు బాధ్యత తీసుకోవాలని సూచించారు.సియస్ఆర్ నిధులతో రూ.10 లక్షలు చొప్పున కస్తూరిభా నగరపాలక బాలికోన్నతపాఠశాల, కొవ్వలి జెడ్పి పాఠశాలలో లైబ్రరీ గదులను ఏర్పాటు చేయగా ఏలూరు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో రూ. 24 లక్షలతో ఆదివారపుపేటలోని ఎఆర్ డిజికె నగరపాలక ఉన్నతపాఠశాలలో లైబ్రరీ గదులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.పదోతరగతి విద్యార్థులకు బెస్ట్ ఆఫ్‌లక్ చెప్పిన జిల్లా కలెక్టర్ ఆయా పాఠశాలల్లో లైబ్రరీ గదులను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ అక్కడ ఉన్న పదోతరగతి విద్యార్థులతో ముచ్చటిస్తూ రానున్న పరీక్షల్లో విజయవంతులు కావాలని విద్యార్థులకు బెస్ట్ ఆఫ్ లక్ చెప్పారు. పరీక్షలకు వున్న సమయాన్ని వృధాచేయకుండా విద్యపైనే దృష్టి పెట్టాలన్నారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి శ్యామ్ సుందర్, నగరపాలక సంస్థ అదనపు కమీషనరు బాపిరాజు, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉజ్వల, జి. సునీత, పలువురు నగరపాలక సంస్థ ఇంజనీర్లు, టీచర్లు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు సంతృప్తి చెందేలా స్పందన అర్జీలకు పరిష్కారం

- అధికారులకు జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి ఆదేశం



**భీమవరం,మేజర్ న్యూస్ :** జిల్లా కలెక్టరేట్ స్పందన సమావేశ మందిరం నందు స్పందన కార్యక్రమంలో పిర్యాదుదారులు నుండి అర్జీలను సోమవారం జిల్లా కలెక్టర్ స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఫిర్యాదు దారుల అర్జీలను సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారులు సంతృప్తిచెందేలా నిర్ణీత గడువులోపు పరిష్కరించాలన్నారు. అర్జీదారులు సమస్య పరిష్కారం కాలేదని తరచు కార్యాలయం చుట్టూ తిరగకుండా, ఒకసారి వచ్చిన పిర్యాదు రెండవ సారి రాకుండా చూడవలసిన బాధ్యత సంబంధిత అధికారులదేనని జిల్లా కలక్టర్ పి.ప్రశాంతి అన్నారు.ఈ రోజు నిర్వహించిన స్పందనలో 226 పిర్యాదులు అందాయి.వీటిలో కొన్ని ఈ విధంగా ఉన్నాయి.బల్లా జోగి సత్యనారాయణ ఆచంట మండలం కోడేరు గ్రామ నివాసి. రెండు కొబ్బరి చెట్లు మా ఇంటిమీదకు వంగాయి.కొబ్బరి కాయలు,కొబ్బరి మట్టలు తరచూ పడుచున్నాయి.మీద పడితే ఎంత ఇబ్బంది ఉంటుందో అర్థం చేసుకుని వాటిని తొలగించాలని కోరారు.తిరుమాని రాంబాబు మొగల్తూరు మండలం ముత్యాల పల్లి గ్రామ నివాసి.ఇంటి స్థలం కొరకు దరఖాస్తు పెట్టుకున్నాను. 90 రోజుల్లో మంజూరు చేస్తామని లెటరు కూడా ఇచ్చారు. గడువు పూర్తి అయ్యింది నాకు స్థలం రాలేదు. మంజూరు చేయవలసిందిగా కోరారు.పోతుల జీవమణి భీమవరం 12 వార్డు గునుపూడి నివాసి. ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రి నుండి నా భర్త మరణం ధ్రువీకరణ పత్రం ఇప్పించండి. నేను పెన్షన్ కు దరఖాస్తు పెట్టుకుంటాను. కొలమశెట్టి లక్ష్మి అత్తిలి మండలం అత్తిలి గ్రామ నివాసి. నాకు పెళ్ళి అయ్యి 16 ఏళ్లు అయింది. భర్త, అత్తమామలు చిత్రహింసలు పెడుతున్నారు నాకు ముగ్గురు పిల్లలు ఉన్నారు. నాకు న్యాయం చేయండి.చెరుకు సత్యనారాయణ పెంటపాడు మండలం జట్లపాలెం గ్రామ నివాసి. కరెంటు బిల్లులో సర్వీసు నెంబరు తప్పుగా నమోదయింది. ఎన్నిసార్లు తిరిగినా సరి చేయుట లేదు పరిష్కారం చూపండి.ఈ కార్యక్రమంలో జిల్లా జాయింటు కలెక్టర్ ఎస్.రామ్ సుందర్ రెడ్డి, జిల్లా రెవిన్యూ అధికారి బి. శివన్నారాయణ రెడ్డి, డిప్యూటీ ట్రైనీ కలెక్టర్ కానాల సంగీత్ మాధుర్, జిల్లా వార్డు, గ్రామ సచివాలయాల అధికారి కెసిహెచ్ అప్పారావు, డియార్డీఏ అధికారి యన్ వియస్ ప్రసాద యాదవ్, డిఎస్పీ బి శ్రీనాథ్, వివిధ శాఖల జిల్లా అధికారులు, వయోవృద్ధుల సంక్షేమ ట్రిబ్యునల్ అప్పిలేటు మెంబరు మేళం దుర్గా ప్రసాదు, తదితరులు పాల్గొన్నారు.

## బాలుడు వైద్యానికి కొవ్వలి ఫౌండేషన్ రు 50వేలు సహకారం



**నరసాపురం, మేజర్‌న్యూస్ :** పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యదర్శి కొల్లు పెద్దిరాజు మనుమడు తిరుమాని చోక్షిత్ శ్రీ వర్మ అనారోగ్యం తో బాధపడుతూ జూబ్లీహిల్స్ అపోలో హాస్పిటల్స్ లో చికిత్స పొందుతున్నాడు. పెద్దిరాజు కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్ తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు కొవ్వలి యతి రాజా రామ్మోహన్ నాయుడు సంప్రదించి విషయం తెలియజేసారు. స్పందించిన నాయుడు 50వేల రూపాయలు కొవ్వలి ఫౌండేషన్ ద్వారా తక్షణ సహాయం అందించారు.

## చల్ల చింతలపూడి గ్రామ పరిసరాలలో పులి పాద ముద్రికలు

**తిరుగు ప్రయాణములో పులి ఉన్నట్లు గుర్తించాం**
**డి.ఎఫ్.వో రవీంద్ర ధామ వెల్లడి**






**ఏలూరు,మేజర్ న్యూస్:** దెందులూరు మండలం చల్ల చింతలపూడి గ్రామ పరిసరాలలో పులి పాదముద్రికలు గుర్తించినట్లు డి ఎఫ్ వో రవీంద్ర దామ తెలిపారు. నల్లజర్ల మండలము పుల్లలపాడు గ్రామ సమీపములో నల్లజరరిజర్వు ఫారెస్టున నందు పులి సంచారం అవుతున్నట్లు పులి పాద ముద్రికల వలన సమాచారము తెలిసిందన్నారు. పులి తిరుగు ప్రయాణములో ఉన్నట్లుగా పాదముద్రికల ద్వారా గుర్తించా మన్నారు.

అటవీశాఖ వారు సదరు పులి సంచరించే ప్రాంతములలో ఎన్.టి.సి.ఎ. న్యూఢిల్లీ వారిసూచనలతో కెమెరాలతో నిరంతరము పులి కదలికలను తెలుసుకొనుటకు టీములు ద్వారాపెట్రోలింగ్ చేయుచున్నామన్నారు. మైకు ద్వారా సదరు పైన తెలిపిన చుట్టుపక్కల గ్రామాలకుచెందిన ప్రజలకు తగు జాగ్రత్తలు, సూచనలు చేస్తూ అప్రమత్తముగా ఉండ వలసినదిగా ఆటవీశాఖ ద్వారా తెలియజేశామన్నారు.

## వివాదాలకు, జూదాలకు యువత దూరంగా ఉండాలి

- సర్కిల్ ఇన్స్పెక్టర్ క్రాంతి కుమార్



**టి.నర్సాపురం, మేజర్‌న్యూస్:** సమాజంలో జరిగే అవినీతి అక్రమాలను పోలీసుల దృష్టికి తీసుకు రావాలని జీలుగుమిల్లి డివిజన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ టి. క్రాంతి కుమార్ దళిత నాయకులను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో గొడవలకు, జూద క్రీడలకు యువత దూరంగా ఉండాలని తెలిపారు. సమాజంలో జరిగే అవినీతి కార్యక్రమాలకు పాల్పడే వారి సమాచారాన్నిపోలీసులకు అందించాలని కోరారు. సమాజ అభివృద్ధికి కృషి చేయాలని ఎంఆర్పిఎస్ నాయకులకు, దళిత నాయకులకు సూచించారు.

సీఐ టి క్రాంతి కుమార్‌ను టి. నర్సాపురం పోలీస్ స్టేషన్‌లో దళిత నాయకులు,ఎంఆర్పిఎస్ నాయకులు ఎన్ దుర్గారావు, బొక్కా శ్రీను, మోదుగు మహేష్, వేల్పుల సుందరం, బాబు జగ్జీవన్ రామ్ యూత్ ప్రెసిడెంట్ నందిపాము రవి, ఎం ఆర్ పి ఎస్ మండల నాయకులు జుజ్జువరపు అశోక్ , డోలా వరప్రసాద్, కోట కనకరాజు, తదితరు లు మర్యాద పూర్వకంగా కలిశారు.

# క్షేత్ర స్థాయిలో టిడిపిని మరింత బలోపేతం చేద్దాం

- మరో 73 రోజుల్లో తిరుగులేని మెజారిటీతో టిడిపి
- జనసేన కూటమికి అధికారం
- దెందులూరు నియోజకవర్గ బూత్ కన్వీనర్ల శిక్షణలో చింతమనేని ప్రభాకర్



**దెందులూరు,మేజర్ న్యూస్ :** క్షేత్ర స్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయడంలో బూత్ కన్వీనర్లు ప్రత్యేక చొరవ చూపించాలని,పార్టీ కార్యక్రమాలను ప్రజలకు మరింత చేరువ చేసే దిశగా పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని టిడిపి శ్రేణులకు దెందులూరు మాజీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ దిశా నిర్దేశం చేశారు.ఏలూరు జిల్లా పార్టీ కార్యాలయంలో సోమవారం జరిగిన దెందులూరు నియోజకవర్గానికి చెందిన పెదవేగి, పెదపాడు, దెందులూరు, ఏలూరు రూరల్ మండలాల బూత్ కన్వీనర్ల ప్రత్యేక శిక్షణా కార్యక్రమంలో చింతమనేని ప్రభాకర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన చింతమనేని ప్రభాకర్ రాబోయే ఎన్నికల నేపధ్యంలో అమలు చేయాల్సిన విధానముపై కన్వీనర్లకు దిశానిర్దేశం చేశారు.మండలాల వారీగా క్లస్టర్ ఇంచార్జ్లు, యూనిట్ ఇన్చార్జ్లు, బూత్ కన్వీనర్ల పని తీరును స్వయంగా సమీక్షించారు.ఈ సందర్భంగా చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ జగన్ రాక్షస పాలనను ప్రజలు పూర్తిగా అసహ్యించుకుంటున్నారని,మరో 73రోజుల్లో టిడిపి జనసేన కూటమి భారీ మెజారిటీతో అధికారంలోకి రావడం ఖాయం అని అన్నారు.బాబు షూరిటీ-భవిష్యత్తు గ్యారంటీ అనేది ఒక మహత్తర కార్యక్రమం అని, చంద్రబాబు నాయుడు ప్రవేశ పెట్టిన 6పథకాల విశిష్టతను ప్రతి కుటుంబానికి వివరించి, గ్యారంటీ పత్రాలు అందచేయాలని సూచించారు.2024 ఎన్నికల్లో దెందులూరులో మన విజయం ఖరారు అయిపోయింది కాబట్టి, ఇప్పటి నుంచే ఎవరూ అలసత్వం ప్రదర్శించ కూడదని అన్నారు.

ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మాగంటి మిల్లు బాబు, లావేటి శ్రీనివాస్, నంబూరి నాగరాజు, బొప్పన సుధా, పార్లమెంటరీ సెక్రటరీ మోరు శ్రావణి, సమన్వయకర్త ఉప్పలపాటి రాంప్రసాద్, కోర్డినేటర్ వై.వి.యార్, క్లస్టర్ ఇన్చార్జ్లు మంచినేని శ్రీనివాస రావు పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# జల జీవన్ మిషన్ పనులు వేగవంతం చేయాలి

- అధికారులకు జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి ఆదేశం



**భీమవరం,మేజర్ న్యూస్ :** స్థానిక కలెక్టరేట్ ఛాంబర్ నందు జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి జిల్లాలో జరుగుచున్న జె.జె.ఎం పనుల ప్రగతి పై సంబంధిత అధికారులతో సోమవారం సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రూ.407 కోట్ల అంచనా వ్యయంతో 1,474 పనులను జె.జె.ఎం కింద కేటాయించడం జరిగిందన్నారు. ఇప్పటికే 557 పనులు పూర్తికాగా, 1,136 పనులు చేపట్టుటకు టెండర్లు పూర్తి చేయడం జరిగిందని,338 పనులను కమ్యూనిటీ కాంట్రాక్టింగ్ సిస్టం ద్వారా చేపట్టుటకు చర్యలు తీసుకోవడం జరుగుచున్నదన్నారు.అనుకున్నంత స్థాయిలో జె.జె.ఎం.పనులు జరగడంలేదని అసంతృప్తిని వ్యక్తం చేశారు.నూరు శాతం పనులు పూర్తి కావడానికి సంబంధిత అధికారులు కృషి చేయాలన్నారు.పట్టణ ప్రాంతాల్లో అమృత్ పనులు చేపట్టి పూర్తి చేయడంతో చాలావరకు త్రాగునీటి సమస్యలపై ఫిర్యాదులు తగ్గాయి అన్నారు.అమృత్ పనులకు పట్నాల్లో మంచి గుర్తింపు వచ్చిందని, అలాగే గ్రామీణ ప్రాంతాల్లో జె.జె.ఎం పనులు మంచి గుర్తింపు వచ్చేలా పూర్తి చేయాలన్నారు. నూరు శాతం పనులు పూర్తి కావడానికి దగ్గరగా ఉన్న వాటిని గుర్తించి వెంటనే పూర్తిచేసి పెద్ద ఎత్తున ప్రారంభాలకు సిద్ధం చేయాలన్నారు.ప్రతి ఇంటికి కుళాయిని అందచేయడమే లక్ష్యంగా చేపట్టిన పనులు జె.జె.ఎం పథకంలో భాగంగా జరుగుతున్నాయనే గుర్తింపు ప్రతి గ్రామ పంచాయతీలోని ప్రజలకు తెలియ వచ్చేలా ఉండాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ నీటి సరఫరా అధికారి ఎ.రామ స్వామి, డి.ఈ లు పి.శ్రీనివాసరావు, టి శ్రీనివాసరావు, కె. దనానందుడు, ఎన్ వి కృష్ణారావు, తదితరులు పాల్గొన్నారు.

# పడవ ప్రయాణంలో ప్రాణ సంకటం

- పడవకు మరో పడవ కట్టి ప్రయాణికుల దాటవేత
- నిండు గోదావరిలో నాటు పడవల విహారం
- నిబంధనలు గాలికోదిలేసిన పాటదారుడు




**వేలేరుపాడు,మేజర్‌న్యూస్ :** వేలేరుపాడు మండలంలోని రుద్రంకోట గోదావరి రేవులో పడవ ప్రయాణం ప్రాణ సంకటం గా మారింది.ఎంత ఎక్కువ ప్రయాణికులను పడవలో దాట వేస్తే అంత సొమ్ము చేతి కొస్తుంది. అన్నదే ప్రదాన ఎజెండాగా ప్రభుత్వ నిబంధనలను పూర్తిగా గాలికి వదిలేసిన సంభదిత రేవు పాట దారుడు ఇష్టానుసారంగా ప్రయాణికులను దాట వేస్తున్న తీరు ప్రయాణికులకు భయ భ్రాంతులు కల్గిస్తోంది. నిండు గోదావరిలో ప్రజల ప్రాణాలతో చెలగాట మాడుతున్న విషయంపై అధికారులు దృష్టిసారించాల్సి ఉంది.చేతులు కాలాక ఆకులు పట్టకోకుండా ముందుగానే మేల్కొని పాటదారుడి పై తగిన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.కెపాసిటీ కి మించి నాటు పడవ లో జనాన్ని తరలిస్తున్న క్రమంలో ఒక పడవకు మరో పడవ కట్టి దాని లో కూడా జనాన్ని తరలిస్తు ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు.రుద్రం కోట రేవు నుండి కూనవరం వరకు ఈ ఏడాది జనవరిలో నిండు గోదావరి ప్రవహిస్తోంది.పోలవరం ప్రాజెక్టు వద్ద గేట్లు మూసి వేయడం గోదావరి బ్యాక్ వాటర్ వలన గోదావరి నది నిండు గా ఉంది. ఈ నేపథ్యంలో నాటు పడవ ప్రయాణం ఎంత వరకు సురక్షిత మో సంభ%శీ%దిత అధికారులు గుర్తించాల్సి ఉంది.నిండు గోదావరి లో నాటు పడవ స్థానంలో లాంచిని ఏర్పాటు చేస్తే దానిలో కాస్త ఎక్కువ జనం ప్రయాణించిన భద్రత ఉంటుంది.కానీ దీనికి విరుద్ధంగా నాటు పడవకు ఇంకో నాటు పడవ ను తాళ్ల తో కట్టి జనాన్ని దాటించ డం లో ప్రమాదం ఎంతైనా పొంచి ఉంది. ప్రతీ రోజు ఇక్కడ వందల సంఖ్యలో ప్రయాణికులు గోదావరినది పై పడవ ప్రయాణం కొనసాగిస్తారు.ఇదే అదునుగా గ్రామ పంచాయతీ ప్రతీ ఏడాది నిర్వహించే రేవు పాటలో కాస్త ఎక్కువ పలికిన కానీ పాట దక్కించు కునేందుకు పోటీ పడి అల్లూరి జిల్లా వాసులు ఈ ఏడాది రేవు పాట దక్కించి తన ఇష్టానుసారంగా అధిక రేట్లు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి.రేవులో ధరల బోర్డు ఏర్పాటు చేసి,టిక్కెట్ సైతం ఇవ్వాల్సి ఉంది.కానీ ఇక్కడ మనిషికో రేటు బైక్ లకు ఒక రేటు సొంతంగా నిర్ణయించి డబ్బులు దండు కంటున్నారని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. ఇకనైనా సంభం దిత అధికారులు పడవ ప్రయాణం పై దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.

## తాడేపల్లిగూడెంలో ఇద్దరు బిఎల్ఓల సస్పెన్షన్

- ఓటర్ల జాబితాలో అవకతవకలపై జిల్లా కలెక్టర్ చర్య



**భీమవరం,మేజర్‌న్యూస్:** తుదిఓటర్ల జాబితాలో పొరపాట్లకు ఇద్దరు బిఎల్వోలను విధుల నుండి సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి. తాడేపల్లిగూడెం వార్డు సచివాలయం నెం.20లో విలేజ్ రెవెన్యూ అధికారి గ్రేటు-2 బిఎల్‌వోగా విధులు నిర్వహిస్తున్న జి.నిర్మల, పెద్ద తాడేపల్లి సచివాల యం-2 ఇంజనీరింగ్ అసిస్టెంట్ బిఎల్ఓగా విధులు నిర్వహిస్తున్న వి.అనూషను ఇటీవల ప్రకటించిన ఓటర్ల తుది జాబితాలో దొర్లిన తప్పులకు బాధ్యులను చేస్తూ జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి సోమవారం విధుల నుండి సస్పెండ్ చేస్తూ పూర్తి విచారణకు జిల్లా కలెక్టర్ ఉత్తర్వులను జారీ చేయడం జరిగింది.

## మల్లంపేటలోని ఆలయాలకు ధూప, దీప, నైవేద్య స్కీం

**డిప్యూటీ సీఎం 'కొట్టు'కు సినీ నటుడు నారాయణమూర్తి**



**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్ :** తాడేపల్లిగూడెంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, దేవదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ ను ప్రముఖ సినీ నటుడు ఆర్.నారాయణమూర్తి సోమవారం కలిశారు. తన స్వగ్రామం కాకినాడ జిల్లా రౌతులపూడి మండలం మల్లంపేట గ్రామంలోని శ్రీ రామాలయం, వినాయకుడి రెండు ఆలయాలకు ధూప, దీప, నైవేద్యం స్కీం అమలు చేయాలని కోరుతూ నటుడు నారాయణమూర్తి మంత్రి కొట్టుకు వినతి పత్రాలు అందజేశారు. పరిశీలించి మంజూరు చేస్తామని ఈ సందర్భంగా మంత్రి కొట్టు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నారాయణమూర్తి తమ్ముడు, కర్రి భాస్కరరావు, కే.రామకృష్ణ పాల్గొన్నారు.

## అధికారం అప్పగిస్తే భూములు కబ్జా చేస్తారా?



**ఏలూరుకార్పొరేషన్, మేజర్ న్యూస్:** ఏలూరు నియోజక వర్గంలోని 15 వ డివిజన్‌లో ఉన్న నెహ్రూ నగర్ ఆముదాల అప్పలస్వామి కాలనీలో ఉన్న కామన్ సైట్‌ని అధికార పార్టీకి చెందినకొంతమంది నాయకు లు కబ్జా చేస్తున్నారని అక్కడి స్థానిక ప్రజలు జనసేన ఏలూరు ఇన్చార్జి రెడ్డి అప్పల నాయుడు వద్ద మొరపెట్టుకున్నారు.. దీనిపై స్పందించిన రెడ్డి అప్పల నాయుడు ఆ స్థలాన్ని జనసేన నాయకులతో కలిసి సోమవారం పరిశీలించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏలూరులో మీకు ఓట్లు వేసి మిమ్మల్ని తమ భుజాలపై మోసిన పాపాన ఆ డివిజన్ ప్రజలకు చేసిన ఘనకార్యం ఇదా అని ప్రశ్నించారు.. అలాగే ఈస్థలంలో రాత్రివేళల్లోఅసాంఘికకార్యకలాపాలు జరుగు తున్నాయని వాటిని అధికారులు అరికట్టాలని కోరారు.. ఈ స్థలం కబ్జాకు గురిఅవకుండా చూడాల్సిన బాధ్యత ఏలూరు శాసనసభ్యుడు మేయర్ మున్సిపల్ కమిషనర్ వారిపై ఉందని వారికి ఈ విధంగా గుర్తు చేస్తున్నామని అన్నారు.. అలాగే కొన్ని చోట్ల చెత్తాచెదారం పెరిగి ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని దీనిపై మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి ఈ స్థలాన్ని శుభ్రపరచాలని ఆయన కోరారు.. లేనిపక్షంలో జనసేన పార్టీకి తరపున మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని స్థానిక మున్సిపల్ అధికారులను హెచ్చరించారు.. రానున్న రోజుల్లో జనసేన తెలుగుదేశం పార్టీల ఉమ్మడి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఈ స్థలంలో ఏదైనా దేవాలయాలు కానీ,పార్కు కానీ,కమ్యూనిటీ హాల్ కానీ,కళ్యాణ మండపం కానీ ప్రజలకు కావలసిన ఉపయోగపడే విధంగా ఏదైనా నిర్మాణాలను కట్టి ఇస్తామని స్థానిక ప్రజలకు హామీ ఇచ్చారు..ఈ కార్యక్రమంలో పైడి లక్ష్మణరావు, నగిరెడ్డి కాశీ నరేష్, ఓబిలిశెట్టి శ్రావణ్ కుమార్ గుప్తా, సరిది రాజేష్, కావూరి వాణిశ్రీ,వీరంకి పండు, రెడ్డి గౌరీ శంకర్,బోండా రాము నాయుడు, బొత్స మధు, ఎట్రించి ధర్మేంద్ర, కందుకూరి ఈశ్వరరావు, దోసపర్తి రాజు, బుద్ధా నాగేశ్వరరావు, జనసేన రవి, బలరాం, తుమ్మపాల ఉమాదుర్గ మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు..

## విద్యార్థినిలపై హెచ్ఎం అసభ్య ప్రవర్తనపై వేణుమాధవ్ రెడ్డి సీరియస్




పెనుమంట్ర,మేజర్ న్యూస్ : అత్తిలి మండలం బల్లిపాడు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యులు విద్యార్థుల పట్ల అసభ్య ప్రవర్తనపై రాష్ట్ర విద్య, సంక్షేమ మౌలిక వస్తువుల అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్, రాష్ట్ర యువజన కార్యదర్శి కొవ్వూరి వేణుమాధవ్ రెడ్డి సీరియస్ అయ్యారు. గత కొంతకాలంగా నాలుగో తరగతి విద్యార్థినులను వంట గదిలోకి తీసుకెళ్లి సెల్ ఫోన్ లో వీడియోలు చూపించి అసభ్యంగా ప్రవర్తిస్తున్నారన్న విషయం తమ దృష్టికి వచ్చిందన్నారు. దీనిపై స్పందించి కన్నతండ్రి వయస్సు లో ఉండి విద్యాబుద్ధులు నేర్పాల్సిన గురువు ఇలాంటి దారుణానికి పాల్పడటం దురదృష్టకరమన్నారు. ఈ ఘటనపై జిల్లా విద్యాశాఖ అధికారులతో మాట్లాడడం జరిగిందన్నారు. దీంతో ప్రధానోపాధ్యాయులు పై సస్పెన్షన్ ఉత్తర్వులు జారీ చేశామన్నారు. సంబంధిత విద్యార్థునుల తల్లిదండ్రులతో మాట్లాడడం జరిగిందన్నారు. ఇప్పటికే హెడ్ మాస్టారు పై ఫోక్సో, ఎస్సీ, ఎస్టీ పలు సెక్షన్ల క్రింద కేసు నమోదు కేసు నమోదు చేశామన్నారు. విద్యార్థినులకు ప్రభుత్వం తరఫు నుండి న్యాయం జరిగేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## ఏలూరు జిల్లా కాపు సంక్షేమ రైతు సేన అద్యక్షునిగా పూజారి నిరంజన్



**ఏలూరు కార్పొరేషన్, మేజర్ న్యూస్:**కాపు సంక్షేమ రైతుసేన ఏలూరు జిల్లా అద్యక్షునిగా ఏలూరు మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ పూజారి నిరంజన్ ఎంపికైనట్లు కాపుసంక్షేమసేన జీల్లా అద్యక్షులు పులి శ్రీరాములు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు రాష్ట్ర అద్యక్షులు చేగొండి హరిరామజోగయ్య ఉత్తర్వులు జారీ చేశారు.ఈ సందర్భంగా పూజారి నిరంజన్ మాట్లాడుతూ రైతుల, ఆక్వా రైతులను సంఘటితం చేస్తూ ,వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. తనకు పదవి ఇచ్చిన చేగొండి హరిరామజోగయ్య కు సహకరించిన బసవా చినబాబు, పులి శ్రీరాములు కు కృతజ్ఞతలు తెలిపారు.

## 'దెందులూరు'లో ముగిసిన ఆడుదాం ఆంధ్ర క్రీడలు



**దెందులూరు/పెదవేగి/పెదపాడు/ఏలూరు రూరల్,మేజర్ న్యూస్ :** ఆడుదాం ఆంధ్రలో క్రీడాస్ఫూర్తి వెల్లువెత్తింది. మహిళలు, పురుషులు హోరాహోరీగా కబ్బాడి, క్రికెట్, ఖోఖో, వాలీ బాల్, షటిల్ బాడ్మింటన్ క్రీడలలో తమ సత్తా చాటారు. సుమారు 500 మంది క్రీడాకారులు పాల్గొన్న దెందులూరు నియోజకవరం స్థాయి ఆడుదాం ఆంధ్ర పోటీలలో ఎటువంటి పొరపాటు జరగకుండా క్రీడా సంబరాలకు ముగింపు పలికారు. కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ ఆదేశాలతో దెందులూరు నియోజకవర్గం ప్రత్యేక అధికారి జిల్లా గ్రామ పంచాయతీ అధికారి తూతిక శ్రీనివాస విశ్వనాథ్ క్రీడలు సజావుగా జరగడానికి అన్ని చర్యలు చేపట్టగా, దెందులూరు, గోపన్నపాలెం గ్రామ పంచాయతీ సిబ్బంది క్రీడాకారులకు అన్ని వసతులు కల్పించి వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన క్రీడాకారుల మన్ననలు పొందారు.ఆఖరి క్షణం వరకు రాజీలేకుండా తలపడిన మహిళా కబ్బాడిలో ప్రథమస్థానంలో కొవ్వలి సచివాలయం జట్టు, ఖో ఖో మహిళా జట్టు దుగ్గిరాల సచివాలయం నిలవగా, క్రికెట్ మహిళా జట్టు ప్రథమస్థానం కొవ్వలి సచివాలయం కైవసం చేసుకొని, షటిల్ బాడ్మింటన్ మహిళా విభాగం విన్నెర్స్‌గా గాలయగూడెం సచివాలయం మహిళా వాలీబాల్ విన్నర్‌గా దెందులూరు నిలిచింది. అలాగే పురుషుల విభాగంలో కబ్బాడి విభాగంలో ఎస్ కె పల్లి సచివాల యం, ఖోఖోలో కొవ్వగుంట, షటల్ బాడ్మింటన్ లో అప్పన్నవీడు, వాలీబాల్‌లో లక్ష్మీపురం జట్టులు ప్రథమస్థానంలో నిలవగా, క్రికెట్ పురుషుల జట్టు పెదవేగి కైవసం చేసుకుంది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కోట నాగమల్లేశ్వరి, జిల్లా క్రీడా అధికారి శ్రీనివాస్, వ్యాయమ కళాశాల ప్రిన్సిపాల్ డా. నెతన్యాహు, ఎంపీడీఓ లతా, విస్తరణ అధికారి యెన్ తిరుపతి స్వామి, ఫిజికల్ డైరెక్టర్స్ సురేష్ కుమార్, రాధా, సాంబశివరావు, శ్రీనివాస్, మల్లిఖార్జున్, అంబాసిడర్ వి. సౌజన్య,పంచాయతీకార్యదర్శి శ్రీనివాసచౌదరి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభావంతులకు సింథసిస్ చేయూత



**నర్సాపురం,మేజర్‌న్యూస్ :**శ్రీ వైయన్ కళాశాల, టేలర్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల సంఘం సింథసిస్ సహకారంతో ఆర్థికంగా వెనుక బడిన ప్రతిభావంతులకు 60000 (అరువదివేలు) కాలేజీ ఫీజులను సమకూర్చి విద్యార్థులకు అందజేశారు.యంసిఏ మొదటి సంవత్సరం చదువుతున్న వి.నాగేంద్ర, యంబిఏ మొదటి సంవత్సరం చదువుతున్న టి.రజనీ,బిఏరెండోవ సంవత్సరం చదువు తున్న టి.శ్రీనివాస వర్మలకు ఈ సహాయంసోమవారం అందించారు. ఈ కార్యక్రమంలో కాలేజీ సెక్రెటరీ & కరస్పాండెంట్ చినమిల్లి సత్యనారా యణరావు, ప్రిన్సిపాల్ సిహెచ్ కనక రాజు. సింథసిస్ సభ్యులు రంగినీడి సుబ్బారావు, మట్టా సుధీర్ మోహన్, కేపిటల్ రాజు, రౌతుల రామ్మోహన్‌కళాశాల వివిధ విభాగదిపతులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కాలేజీ సెక్రెటరీ &కరస్పాండెంట్ చినమిల్లిసత్యనారాయణ సింథసిస్ అభినందించారు.

## ఎస్సీ, ఎస్టీ చట్టాల అమలకు కృషి

సిఐడి డి.ఎస్.పిలు సిహెచ్ పెంటారావు, బి.రామకృష్ణ, రతన్‌రాజు




**బుట్టాయిగూడెం మేజర్ న్యూస్** : ఎస్సీ ఎస్టీలకు భారత రాజ్యాంగం కల్పించిన చట్టాలు పూర్తిస్థాయిలో అమలు జరుగుతు న్నాయని సిఐడి డి.ఎస్.పి సిహెచ్ పెంటారావు, బి.రామకృష్ణ, రతన్ రాజు తెలిపారు. మండలంలోని కోట రామచంద్రపురం ఐటీడీఏ వద్ద ఎస్సీ ఎస్టీ చట్టాలపై అవగాహన సదస్సును సోమ వారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో నివసించే ఎస్సీ ఎస్టీలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని తెలియజేశారు. చట్టాలపై అవగాహన కలిగి ఉన్నప్పుడే తమకు రావలసిన వాటిని సాధించుకునేందుకు అవ కాశం ఉంటు oదన్నారు అన్నారు. ఎస్సీ ఎస్టీలు చైతన్యం పెంపొం దించేందుకు వివిధకార్యక్రమాలు సదస్సులు నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతరం ఐటీడీఏ ఏపీవో నాయుడు మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజన చట్టాలను పటిష్టంగా అమలు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిఐడి ఇన్స్పెక్టర్ పీవీ నరసింహారావు సిఐడి ఎస్సై ఫణి కుమార్ శ్రీనివాస్ గాయత్రి జీలుగుమిల్లి ఎస్ఐ క్రాంతి కుమార్ స్థానిక ఎస్సై వెంకన్న బాబు ఆదివాసి ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జలగం రాంబాబు ఏజెన్సీ నలుమూలల నుండి 200 మందికి పైగా హాజరయ్యారు.

## లక్కవరం ఎస్సైగా టి.సుధీర్ బాధ్యతలు స్వీకారం



**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్** :జంగారెడ్డిగూడెం మండలం లక్కవరం ఎస్సైగా సోమవారం బాధ్యతలు స్వీకారించిన టి.సుధీర్ ద్వారకాతిరుమల నుండి లక్కవరం పోలీస్ స్టేషన్‌కు బదిలీల్లో భాగంగా వచ్చినట్లు ఆయన తెలిపారు.లక్కవరం పోలీస్ స్టేషన్ పరిధిలో ఎంతటి వారైనా సరే కోడి పందాలు,పేకాట ముఖ్యంగా యువకులు బండి రేసింగ్‌లు నిర్వహిస్తే మాత్రం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై సుధీర్ పేర్కొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలకు రూ.10వేల వితరణ



**పాలకొల్లు,మేజర్ న్యూస్:** స్థానిక జి వి యన్ వి ఆర్.యం. మున్సిపల్ ప్రాథమిక పాఠశాలకు విద్యావేత్త. సమాజ సేవయే మాధవ సేవ అని భావించే . సామాజిక వేత్తగా అనేక కార్యక్రమాలు చేస్తున్నమాంటిసోరి స్కూల్ అధినేత కె.వి కృష్ణ వర్మ సౌజన్యంతో పాఠశాలను చూడగానే చూపర్లకు ఆకట్టుకునే విధంగా దేశభక్తిని అణువణువుగా చలించేలా చేసే అపురూప భారతమాత ముద్దుబిడ్డలైన అగ్గిపిడుగు అల్లూరి సీతారామరాజు చిత్రపటం.. తెల్లవారి గుండెల్లో నిద్రించిన నేతలకే నేతైన నేతాజీ చిత్రం గీయుటకు ఆర్టిస్ట్ రవిశంకర్‌కు కృష్ణవర్మ పదివేల రూపాయలు అందజేశారు.. పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాయపూడి భవానీ ప్రసాద్. పిఎంసి సభ్యులు. తల్లిదండ్రులు. కృష్ణ వర్మ కృతజ్ఞతలు తెలిపారు.

## పాలకొల్లులో న్యాయవాదులు నిరసన




**పాలకొల్లు, మేజర్‌న్యూస్:** పాలకొల్లు కోర్టు ఆవరణలో న్యాయవాదులు సోమవారం రిలే నిరాహార దీక్షను చేపట్టారు, పాలకొల్లు బారసోసియేషన్ అధ్యక్షులు తలుపుల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది, ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ భూ హక్కు చట్టాన్ని రద్దు చేయాలని దీనివల్ల ప్రజలకు అనేక నష్టాలు ఉన్నాయని అన్నారు, ఈ దీక్ష కార్యక్రమంలో దసిక శేషగిరిరావు, పామర్తి నగేష్, సీనియర్ న్యాయవాది గంధం వెంకట సుబ్బారావు, హరగోపాల్, మహిళ న్యాయవాదులు ఈ దీక్షలో చేపట్టారు

## కాశీ విశ్వేశ్వర స్వామి వారి ఆలయంలో బడేటి చంటి ప్రత్యేక పూజలు



**దెందులూరు,మేజర్‌న్యూస్ :** దెందులూరు మండలంలోని దోసపాడు గ్రామం నందు వేంచేసి ఉన్న శ్రీ అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వర స్వామి వారి ఆలయం నందు ఏలూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బడేటి రాధాకృష్ణయ్య(చంటి),ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారవేత్త మామిళ్ళపల్లి పార్థ సారథి,వివిధ హోదాల్లో ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

### ఔట్సోర్సింగ్ సిబ్బందికి 1000 రూపాయలు తక్షణమే చెల్లించాలి



**ఏలూరు,మేజర్ న్యూస్ :**ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా పురపాలక సంఘాలలో నగరపాలక సంస్థలలో నగర పంచాయ తీలలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ సిబ్బందికి,కార్మికులకు సంక్రాంతి సందర్భంగా ఒక్కొక్కరికి 1000 రూపాయలు ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించి జీవో ఎంఎస్ నెంబర్ 12 నీ విడుదల చేసిందని ఏఐటియుసి అనుబంధ ది జోనల్ మున్సిపల్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ఏ అప్పలరాజు తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో ఎంఎస్ నెంబర్ 12 ప్రకారం ఔట్సోర్సింగ్ ఉద్యోగ సిబ్బందికి 1000 రూపాయలు తక్షణమే చెల్లించాలని యూనియన్ నాయకులు నగరపాలక సంస్థ కమిషనర్ సంక్రాంతి వెంకటకృష్ణని కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు. అలాగే ఏలూరులో పార్కు గార్డినర్స్ అందరిని పార్కులలో పని చేయించి పార్కులలో పనిచేస్తున్న ట్యాంకు వాచర్సులందరిని వాటర్ సప్లై ఏఈలకు సరెండర్ చేయాలని కమిషనర్ను కోరారు. ట్యాంక్ వాసర్సు వాటర్ సప్లై ఏఈలకు సరెండర్ చేస్తే వాటర్ సప్లై పనులు సక్రంగా జరగడానికి అవకాశం ఉంటుందని ఏఐటియుసి నాయకులు కమిషనర్ కు తెలిపారు. కమిషనర్‌ను కలసిన వారిలో యూనియన్ సహాయ కార్యదర్శి ఎస్ఎంవి సుబ్బారావు కోశాధికారి బి నారాయణరావు తదితరులు ఉన్నారు.

## "జగన్ పాలనలో రాష్ట్రం సర్వ నాశనం - చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం"




చింతమనేని ప్రభాకర్

**పెదవేగి, మేజర్ న్యూస్:** దెందులూరు నియోజకవర్గం పెదవేగి మండలం కవ్వగుంటలో జరిగిన బాబు షూరిటీ - భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ మాజీ విప్, దెందులూరు మాజీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ చంద్రబాబు లాంటి విజన్ ఉన్న నాయకుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అభివృద్ధిలో ముందుకు దూసుకుపోయిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, ఈనాడు జగన్‌లాంటి ఒక సైకో వ్యక్తి ముఖ్యమంత్రి అవ్వటం వల్ల సర్వ నాశనం అయిపోయిందని, తిరిగి ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలి అంటే టిడిపి జనసేన కూటమి అధికారంలోకి రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని రాష్ట్ర ప్రభుత్వ మాజీ విప్, దెందులూరు మాజీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అన్నారు.పెదవేగి మండలం కవ్వగుంట గ్రామంలో సోమవారం సాయంత్రం జరిగిన బాబు షూరిటీ - భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో చింతమనేని ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా తమ గ్రామానికి విచ్చేసిన చింతమనేనికి స్థానిక నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ఘన స్వాగతం పలికారు.అడుగు అడుగునా పూలజల్లులతో, మహిళల మంగళ హారతులతో చింతమనేనికి ఘన స్వాగతం పలికారు. గ్రామ కూడలిలోని స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాల వేసి ఘన నివాళులు అర్పించారు చింతమనేని ప్రభాకర్.అనంతరం గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి చంద్రబాబు నాయుడు ప్రవేశ పెట్టిన 6 గ్యారంటీ పథకాల విశిష్టతను వివరించారు. టిడిపి జనసేన ప్రభుత్వంలో మహిళలకు, రైతులకు, యువత సహా అన్ని వర్గాల సంక్షేమం కోసం పెద్ద పీట వేస్తామని, ప్రతి ఒక్క సామాజిక వర్గానికి అండగా నిలుస్తూ వారి అభివృద్ధికి తోడ్పాటును అందిస్తామని అన్నారు. ప్రజలను మోసం చేసి గద్దె నెక్కిన జగన్ నిజం స్వరూపం చూసి రాష్ట్ర ప్రజలే కాకుండా, ఆఖరికి ఆయన సొంత తల్లి, చెల్లి కూడా దూరం అయ్యారని, మరో 73రోజుల్లో జగన్ ప్రభుత్వం పోయి, టిడిపి జనసేన ఆధ్వర్యంలో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రానున్నదని తెలిపారు.ఈ కార్యక్రమంలో పెదవేగి మండల పార్టీ అధ్యక్షులు బొప్పన సుధా, దెందులూరు మండల పార్టీ అధ్యక్షుడు మాగంటి మిల్లు బాబు, తెలుగు యువత అధ్యక్షుడు మోతుకురి నాని, సీనియర్ నాయకులు తాతా సత్యనారాయణ, క్లస్టర్ ఇంచార్జ్ మంచినేని శ్రీనివాస్, గ్రామ పార్టీ అధ్యక్షులు కొట్టు నరేష్, మాజీ సర్పంచ్ చుగసాని గంగాధర్, వెంకటేశ్వరరావు, గణేష్, జనసేన నాయకులు పసుపులేటి భార్గవ్, టీ ఎన్ స్ అధ్యక్షుడు మహేష్ యాదవ్ సహా పలువురు యూనిట్ ఇన్చార్జు, బూత్ కన్వీనర్లు, టిడిపి జనసేన నాయకులు, పాల్గొన్నారు

## రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వైసిపి కార్యకర్త కుటుంబానికి పరామర్శ



**పోడూరు, మేజర్ న్యూస్ :** జిన్నూరు శివారు నరసింహారావు పేటలో ఆదివారం ఉదయం రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వైయస్సార్సీపి కార్యకర్త కట్టా గోపాలం (62) కుటుంబ సభ్యులను సోమవారం సొసైటీ చైర్మన్ డిటిడిసి బాబు పరామర్శించారు. జిన్నూరు అన్నపూర్ణమ్మ గుడి వద్ద పాలకొల్లు -మార్టేరు రహదారిపై ద్విచక్ర వాహనం పై వెళుతుండగా మరో ద్విచక్ర వాహనం డి కొనడంతో కట్ట గోపాలం తీవ్రంగా గాయపడ్డారు. తీవ్రగాయాలతో ఉన్న ఆయనను స్థానికులు పాలకొల్లు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే ఆయన మృతి చెందినట్లు అక్కడ వైద్యులు తెలియజేశారు. గోపాలంకు భార్య లీలావతి, వివాహితులైన ఒక కుమార్తె, కుమారుడు ఉన్నారు. రోడ్డు ప్రమాదంలో గోపాలం మృతి చెందడం ఎంతో బాధాకరమనీ, గోపాలం కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా ఆదుకునేలా కృషి చేస్తామని సొసైటీ చైర్మన్ డిటిడిసి బాబు ధైర్యం చెప్పారు. గ్రామ సర్పంచి జమ్ము బేబీ మహాలక్ష్మి, ఏఎంసి డైరెక్టర్ జమ్ము మృత్యుంజయరావు (బుజ్జి) , వైసిపి గ్రామ కమిటీ అధ్యక్షులు భూపతి రాజు సూర్పరాజు, కార్యదర్శి ఒమీసాల దాన వెంకట నరసింహులు, జిత్తుగ శీను, పితాని సత్యప్రసాద్, జక్కం శెట్టి రాము, కడలి శివన్నారాయణ, పంపన చాణిక్య శెట్టి తదితరులు గోపాలం కుటుంబాన్ని పరామర్శించారు.

### ప్రజలను మభ్య పెట్టి మోసం చేయటం మినహా చేసిందేమీ లేదు

**ఎమ్మెల్యే ముదునూరిపై మాజీ ఎమ్మెల్యే బండారు ధ్వజం**

**నరసాపురంరూరల్, మేజర్‌న్యూస్:** శంకుస్థాపన చేసి నాలుగేళ్లు దాటినా పూర్తి చెయ్యని నరసాపురం మండలం నవరసపురం-మేడపాడు రహదారి ని మాజీ ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడు సోమవారం పరిశీలించారు.ఈ సందర్భంగా బండారు మాధవ నాయుడు మాట్లాడుతూ నరసాపురం నియోజకవర్గంలోనే కాదు అటు రాష్ట్ర వ్యాప్తంగా కూడా వైసిపి పాలనలో ప్రజలను మభ్య పెడుతూ మోసం చేస్తూ అవినీతి మయంగా జగన్ పాలన సాగుతుందని ఆయన అన్నారు. గతంలో ఎవరు చెయ్యని, ఎన్నడూ లేని అభివృద్ధి నేను చేశాను అని ఎమ్మెల్యే పలికారని అన్నారు. కావాలంటే తను శంకుస్థాపన చేసిన పనులన్నీ చూసుకోండి అని సాక్షాత్తు చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు పత్రిక ముఖంగా మాట్లాడారనీ మాజీ ఎమ్మెల్యే అన్నారు. ఎమ్మెల్యే మైకులు పగిలేలా చెప్పే అభివృద్ధి నియోజకవర్గంలో క్షేత్ర స్థాయిలో ఎక్కడ కనపడటం లేదని అన్నారు. నవరసపురం రహదారి గుంతలతో ప్రమాదకరంగా ఉందని అన్నారు. ప్రయాణం నరకంగా మారిందని ఆటో డ్రైవర్లు, ప్రజలు వాపోతున్నారని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే చెప్పిన మాటలకు క్షేత్రస్థాయిలో పనులకు పొంతన లేదనీ అన్నారు. నరసాపురం నియోజకవర్గంలో పలు రహదారులను అభివృద్ధి చేశామని చెబుతున్న ఎమ్మెల్యే, ముదునూరి ప్రసాదరాజు నాలుగేళ్ల క్రితం నవరసపురం రహదారి పనులకు భూమి పూజ చేసినా ఇప్పటికీ మొదలుపెట్టలేదంటే ఎమ్మెల్యే అసమర్థ పాలన ఏలా వుందో ప్రజలకు తెలుస్తుందని అన్నారు.ఈ రోజు నుండి ఎమ్మెల్యే ప్రసాదరాజు శంకుస్థాపన చేసిన పనులు, ఏ స్థాయిలో ఉందో, నియోజకవర్గాన్ని ఏస్థాయిలో అభివృద్ధి చేశారో ప్రజలకు చూపిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

## విధులు బహిష్కరించిన న్యాయవాదులు




**నరసాపురం,మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ఆంధ్రప్రదేశ్ భూమి హక్కుల యాజమాన్య చట్టాన్ని (యాక్ట్ 27/2023) రద్దు చేయాలని కోరుతూ నరసాపురం న్యాయవాదులు సోమవారం కోర్టు విధులను బహిష్కరించి నిరసన తెలిపారు. అనంతరం ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ నాయకులు ఆర్.జి.కుమార్, మోచర్ల సత్యకృష్ణ, పోలిశెట్టి నారాయణ స్వామి (బాబ్జీ), చేగొండి బాలాజీ, కురెళ్ళ సోమ శేఖర్, ఉల్లంపర్తి సత్యనారాయణ, చెన్నూరి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన కొత్త చట్టం వల్ల ప్రజల ఆస్తులకు రక్షణ లేకుండా పోతుందని ఆందోళన వ్యక్తం చేసారు. ఎక్కడైనా భూ వివాదాలు ఏర్పడినప్పుడు సివిల్ కోర్టుల ద్వారా వాటిని ప్రజలు పరిష్కరించుకుంటున్నారని తెలిపారు. ఇప్పటికే భూమి రికార్డుల మ్యూటేషన్లు రెవిన్యూ అధికారుల అధీనంలో ఉన్నాయని, ఆస్తుల రిజిస్ట్రేషన్ ల కోసం ప్రత్యేకంగా ఓ విభాగం కూడా ఉందని వారు వివరించారు. వాటిని అన్నింటినీ కాదని కొత్త చట్టంలో పూర్తి అధికారాలను రెవిన్యూ అధికారులకు సంక్రమింప చేయడం గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులూ, భారత రాజ్యాంగం, వివిధ కేంద్ర చట్టాలలో ఉన్న నిబంధనలకు విరుద్ధమని వారు స్పష్టం చేసారు. ప్రభుత్వం స్థిరాస్తులకు సంబంధించిన రెవిన్యూ వసూళ్ల నిమిత్తం మాత్రమే రెవిన్యూ రికార్డులను నమోదు చేయవలసి ఉంటుందని వారు పేర్కొన్నారు. కానీ స్థిరాస్తుల హక్కుల నిర్ధారణ అధికారాలను రెవిన్యూ అధికారులకు పూర్తిగా అప్పగించినట్లయితే రాజకీయ నాయకులు, అధికారుల వత్తిడికి లోనై తద్వారా ప్రజలకు ఉన్న ఆస్తి హక్కులను హరించే ప్రమాదం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేసారు. కొత్త చట్టంలో న్యాయవ్యవస్థకు ఉన్న అధికారాలను తొలగించి పూర్తిగా రెవిన్యూ అధికారులే ఆస్తి హక్కును నిర్ధారించడం, వివాదాలు పరిష్కరించడం, సహజ న్యాయ సూత్రాల ప్రాతిపదికగా ఆస్తి హక్కును నిర్ధారిస్తామని చట్టంలో పేర్కొనడం ఆక్షేపణీయం అని వారు విమర్శించారు. ప్రజల ఆస్తుల భద్రతకు ప్రమాదకరంగా చట్ట నిబంధనలు ఉన్నందున ఈ చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలని వారు డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమంలో న్యాయవాదులు పోలిశెట్టి శ్రీ రఘు రామారావు, పుప్పాల వెంకట కృష్ణారావు, కామన బాల సత్యనారాయణ, దొంగ నరసింహరాజు, నిడుమోలు ఆనంద చక్రవర్తి, ఇ.జె.దాసు, గోడి సత్యనారాయణ, గన్నాబత్తుల మత్స్య వల్లభరావు, బసవా నమశివాయ, కోటిపల్లి శ్రీనివాసమూర్తి, కె.ఏసుబాబు, రంపా పుల్లాజీ, దొంగ సుభాష్ బాబు, అడ్డాల తులసీ దాసు, గునిశెట్టి శ్రీనివాసరావు, చేగొండి గణేశ్వరావు, నక్కా ఆనంద్ బాబు, సోడదాసి శ్రీధర్, కొప్పర్తి నగేష్, బోళ్ళ విక్రమార్కుడు తదితరులు పాల్గొన్నారు.

## ఆదిత్య కళాశాలలో రోడ్డు ప్రమాదాలపై అవగాహన సదస్సు




**ఏలూరు విద్యా విభాగం,మేజర్‌న్యూస్:** రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు వెంటనే స్పందించి బాధితులను కాపాడిన వారిని ప్రోత్సహిస్తూ ఐదు వేల రూపాయల నగదు బహుమతి, ఆపద్బాంధవుడిగా గుర్తించి ప్రభుత్వం సేవ పత్రం అందిస్తుందని మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ కెవిఎస్.ప్రసాద్ తెలిపారు.

జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా సోమవారం స్థానిక సత్రంపాడులోని ఆదిత్య డిగ్రీ కళాశాలలో ఉప రవాణా కమీషనరు యస్. శాంతకుమారి ఆధ్వర్యంలో రహదారి భద్రతా నియమాలపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా యంవిఐ కెవిఎస్ ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి ఏటా జరిగే రోడ్డు ప్రమాదాల్లో అధిక శాతం 30 ఏళ్ళ లోపు వయసు వారే మరణిస్తున్నారని అన్నారు. దీనికి కారణం నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం, రోడ్డు భద్రత నియమాలు పాటించకపోవడం తదితర కారణాల వలన జరుగుతున్నాయన్నారు. మీపై మీ తల్లిదండ్రులు ఎన్నో ఆశలు పెట్టుకున్నారని, వారిని దృష్టిలో ఉంచుకుని వాహనాలను నడపాలని, అదేవిధముగా హెల్మెట్, సీట్ బెల్ట్ తదితర భద్రతా నియమాలు పాటిస్తూ ఉన్నప్పుడు మాత్రమే ప్రమాదాలకు దూరంగా ఉండొచ్చన్నారు.

మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ జి. నాగ మురళి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల్లో ఎక్కువగా 16 నుంచి 35 ఏళ్ళ మధ్య వయసు వారు మరణిస్తుండటం చాల బాధాకరమని అన్నారు. 18 ఏళ్ళ వయసు నిండిన వారు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ తీసుకోవాలని, రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తూ ప్రమాదాలకు దూరంగా ఉండాలన్నారు.

కార్యక్రమములో మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్లు జి.ప్రసాద్, కెవిఎస్.ప్రసాద్, అసిస్టెంట్ మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ అజ్మీరా బద్దు, జి.స్వామి, రోడ్డు భద్రతా వైద్యురాలు మౌనిక, రోడ్డు భద్రతా వైద్యురాలు జి. మౌనిక, కళాశాల ప్రిన్సిపల్ వంగా వెంకటేశ్వర రావు, సిబ్బంది పాల్గొన్నారు.

